# రైతు సాధికార సంస్థ

# వ్యవసాయ ఋణ ఉపశమన పథకం

రైతుల ఆర్థిక దుస్థితిని దృష్టిలో ఉంచుకుని, రైతుల ఋణ భారాన్ని తగ్గించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు సాధికార సంస్థ ద్వారా రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వ్యవసాయ ఋణ ఉపశమన పథకం, 2014 నుండి అమలు చేయుచున్నది. ది.31.12.2013 నాటికి రైతులు బకాయి పడిన పంట ఋణాలు మరియు వ్యవసాయ అవసరాల నిమిత్తం తీసుకొన్న బంగారం, ఋణాలు, ప్రకృతి వైపరీత్యాల కారణముగా మధ్య కాలిక ఋణాలుగా మార్చబడిన ఋణాలతో సహా (వడ్డీతో కలిపి) ఈ పథకం క్రింద ఉపశమనం కల్పించబడినది. కుటుంబానికి గరిష్ఠంగా 1 లక్ష 50 వేల వరకు వ్యవసాయ పంట ఋణాలు ఉపశమనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ ఋణ ఉపశమన పథకంతో పాటు ఉద్యాన పంటలకు ఉపశమనం ముందుగా ప్రకటించక పోయినా, మద్దతు మరియు ఋణ విమోచన ప్రయోజనం కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యాన పంటలకు ఎకరానికి రూ. 10 వేల చొప్పున కుటుంబానికి రూ.50 వేలు మించకుండా ఏకమొత్తం పరిష్కారం చేయబడినది. వ్యవసాయ ఋణ ఉపశమన పథకం, 2014 మరియు ఉద్యాన పంటల ఋణ ఉపశమనం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు 24 వేల కోట్ల రూపాయలు ఋణ ఉపశమనం చెల్లించవలసి యుండగా, 10శాతం వడ్డీతో సహా ఇప్పటివరకు 15 వేల 38 కోట్ల రూపాయలు చెల్లించడమైనది.

వ్యవసాయ ఋణ ఉపశమన పథకం, 2014 ద్వారా రూ.54.98 లక్షల ఋణ ఖాతాలకు మొదటి వాయిదా క్రింద 7564 కోట్ల 69 లక్షల రూపాయలు విడుదల చేయడమైనది. ఈ మొత్తంలో రూ. 50,000/- లేదా అంతకన్నా తక్కువ బాకీ ఉన్న 23 లక్షల 76 వేల ఋణ ఖాతాలకు గానూ రూ. 4492 కోట్ల 96 లక్షల ఏకమొత్తంగా ఋణ ఉపశమన పరిష్కారం (వన్‌టైం సెటిల్మెంట్) చేయటం జరిగింది.

వ్యవసాయ ఋణ ఉపశమన పథకంలో రెండవ వాయిదా క్రింద 10 శాతం వడ్డీతో కలిపి 36 లక్షల 39 వేల రైతుల ఋణ ఖాతాలకు 3302 కోట్ల 81 లక్షల రూపాయలు విడుదల చేయడమైనది. వ్యవసాయ ఋణ ఉపశమన పథకంలో మూడవ వాయిదా క్రింద 3629 కోట్ల 77 లక్షల రూపాయలను 36 లక్షల 68 వేల రైతుల ఋణ ఖాతాలకు 10 శాతం వడ్డీతో కలిపి విడుదల చేయడమైనది.

రెండు, మూడు విడతల మొత్తం విడుదలైన తర్వాత కూడా, రైతుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి అర్హత గల 6551 ఋణ ఖాతాలకు రూ. 155.95 కోట్లను విడుదల చేయడమైనది.

ఉద్యాన పంటల క్రింద 2,22,679 రైతుల ఋణ ఖాతాలకు 384 కోట్ల 47 లక్షల రూపాయలు విడుదల చేయడమైనది.

## ఏకమొత్త పరిష్కారము (ఓటియస్)

ఎ) స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అర్హత గల మొత్తం రూ. 50 వేల లోపు ఉన్న మరియు ఋణ ఖాతాలో రూ.50 వేలు లోపు బాకీ ఉన్నట్లయితే రైతులకు ఏక మొత్తంలో ఋణ ఉపశమనం చేయబడినది.

బి) కుటుంబానికి రూ.1 లక్ష 50 వేల వరకు **CRDA** ప్రాంతములో ఉన్న రైతుల ఖాతాలకు ఏక మొత్తంలో ఋణ ఉపశమనం

సి) చనిపోయిన రైతుల ఖాతాలకు ది.31.12.2013 నాటికి బాకీ ఉన్న మొత్తం గరిష్ఠంగా రూ.1 లక్ష 50 వేల వరకు ఏక మొత్త పరిష్కారం.

డి) ఋణ ఉపశమన పథకం క్రింద 23 లక్షల 76 వేల రైతుల ఖాతాలకు రూ. 4,493 కోట్లు ఏక మొత్త పరిష్కారం లభించింది.

2018-19 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ ఋణ ఉపశమనం పథకం క్రింద (10 శాతం వార్షిక వడ్డీతో సహా) 4వ విడత చెల్లింపునకు ప్రభుత్వం రూ.4100 కోట్లు నాన్ ప్లాన్ పద్దు క్రింద కేటాయించబడినది.

## జిల్లాల వారిగా వ్యవసాయ ఋణ ఉపశమన పథకం క్రింద విడుదల చేసిన మొత్తం మరియు ఖాతాల సంఖ్య

(రూ. కోట్లలో)

| క్ర. సం | జిల్లా | మొదటి విడత | | రెండవ విడత | | మూడవ విడత | | ఉద్యాన | | మొత్తం ఫిర్యాదులు | | వ్యవసాయ మరియు ఉద్యాన ఋణ ఉపశమన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఋణ ఖాతాల సంఖ్య | మొదటి విడత మొత్తం | ఋణ ఖాతాల సంఖ్య | ఒక సం॥నికి 10 శాతం వడ్డీతో కలిపి మొత్తం | ఋణ ఖాతాల సంఖ్య | రెండు సం॥లకు 10 శాతం వడ్డీతో కలిపి మొత్తం | ఋణ ఖాతాల సంఖ్య | ఋణ ఉపశమన మొత్తం | ఋణ ఖాతాల సంఖ్య | ఋణ ఉపశమన మొత్తం | |
| 1 | శ్రీకాకుళం | 296510 | 410.86 | 146709 | 113.38 | 151476 | 127.36 | 7752 | 14.88 | 1272 | 2.29 | 668.77 |
| 2 | విజయనగరం | 215719 | 316.97 | 91059 | 69.16 | 95600 | 78.20 | 4425 | 9.27 | 5568 | 9.75 | 483.35 |
| 3 | విశాఖపట్నం | 216712 | 325.03 | 100583 | 87.21 | 101259 | 95.57 | 10513 | 14.02 | 2529 | 5.34 | 527.16 |
| 4 | తూర్పు గోదావరి | 461701 | 626.08 | 249712 | 192.75 | 250570 | 211.12 | 31516 | 39.97 | 3039 | 6.11 | 1076.03 |
| 5 | పశ్చిమ గోదావరి | 493121 | 640.22 | 335456 | 288.56 | 336542 | 315.00 | 14243 | 23.63 | 6153 | 13.70 | 1281.12 |
| 6 | కృష్ణా | 444985 | 580.44 | 296324 | 255.32 | 298472 | 281.15 | 8612 | 15.60 | 4866 | 10.77 | 1143.28 |
| 7 | గుంటూరు | 667243 | 931.18 | 522321 | 535.12 | 527095 | 587.77 | 19942 | 24.05 | 14750 | 41.88 | 2120.00 |
| 8 | ప్రకాశం | 459385 | 602.55 | 367888 | 378.11 | 371484 | 417.80 | 2691 | 6.98 | 9107 | 25.26 | 1430.70 |
| 9 | ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు | 282472 | 398.02 | 193003 | 170.12 | 193613 | 186.42 | 17365 | 36.16 | 3366 | 8.22 | 798.93 |
| 10 | చిత్తూరు | 370682 | 516.92 | 266312 | 251.35 | 266713 | 274.34 | 58277 | 108.93 | 1058 | 2.21 | 1153.75 |
| 11 | వై.ఎస్.ఆర్.కడప | 352060 | 465.14 | 254317 | 226.26 | 255886 | 248.57 | 37605 | 68.22 | 3820 | 8.54 | 1016.73 |
| 12 | అనంతపురము | 806722 | 1063.47 | 545759 | 458.34 | 548675 | 502.56 | 7439 | 17.56 | 6273 | 12.78 | 2054.70 |
| 13 | కర్నూలు | 430830 | 687.81 | 270110 | 277.13 | 271504 | 303.91 | 2299 | 5.20 | 3750 | 9.11 | 1283.17 |
| | మొత్తము | 5498142 | 7564.69 | 3639553 | 3302.81 | 3668889 | 3629.77 | 222679 | 384.4743 | 65551 | 155.95 | 15037.688 |